## క్లుప్తంగా

### పండ్ల మొక్కల పెంపకంతో ఆర్థికాభివృద్ధి

**చింతపల్లి:** గిరిజన రైతులు పండ్ల మొక్కల పెంపకం ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని జెడ్పీటీసీ పోతురాజు బాలయ్యపడాల్ అన్నారు.మంగళవారం పంచాయతీ పరిధి చిలకల మామిడిలో వన్‌డే ఓరియంటేషన్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకంలో ఉద్యానవన శాఖ పంపిణీ చేస్తున్న మొక్కలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుష్పలత, ఎంపీడీవో సీతామహాలక్ష్మి, ఏపీవో రాజు,ఉపాధి పథకం సిబ్బంది పాల్గొన్నారు.

### విరివిగా మొక్కలు నాటాలి



పాతరామవరంలో మొక్కలు నాటుతున్న ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జిరెడ్డి

**గంగవరం :** ప్రతి ఇంటా విరివిగా మొక్కలను నాటాలని, పర్యావరణ పరిరక్షణ, అడవుల రక్షణ అందరి బాధ్యత అని షెడ్యూల్ ట్రైబ్స్ కమిషన్ చైర్మన్‌గా ఎంపికైన సొల్ల బొజ్జి రెడ్డి అన్నారు. మంగళవారం భయ్యనపల్లి, పాతరామవరం గ్రామాల్లో నిర్వహించిన మొక్కల నాటే కార్యక్రమంలో బొజ్జిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భయ్యనపల్లి సర్పంచ్ బూరకట్ల పార్వతి, మాజీ సర్పంచ్ కుంజం వెంకటేశ్వర్లుదొర తదితరులు పాల్గొన్నారు.

### గ్రీవెన్స్ ద్వారా రైతుల సమస్యల పరిష్కారం



సమస్యలపై సూచనలిస్తున్న ఏవో శివ శ్రీనివాస్

**అడ్డతీగల:** అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి సమస్యలు ఉన్నట్టయితే గ్రీవెన్స్ ద్వారా పరిష్కరించుకోవచ్చని మండల వ్యవసాయాధికారి సీహెచ్ శివ శ్రీనివాస్ అన్నారు. ఈ అంశంపై రైతులకు అవగాహన కల్పించాలని గ్రామసచివాలయాల సహాయకులకు ఏవో సూచించారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్నదాత సుఖీభవ పథకం జాబితాలో లేని రైతులు సచివాలయాల పరిధిలోని గ్రామ వ్యవసాయ సహాయకులను కలవాలని తెలిపారు.

### 62 మంది గర్భిణులకు వైద్యపరీక్షలు



రాజవొమ్మంగి పీహెచ్‌సీలో గర్భిణులకు వైద్యపరీక్షలు చేస్తున్న సిబ్బంది

**రాజవొమ్మంగి :** ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాజవొమ్మంగి పీహెచ్‌సీలో 62 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్త హీనత ఉన్న వారిని గుర్తించి ప్రత్యేక వైద్య పర్యవేక్షణలో ఉంచినట్టు డాక్టర్ సుష్మా తెలిపారు.

### నేడు చింతపల్లి మండల సర్వసభ్య సమావేశం

**చింతపల్లి:** మండల సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహించనున్నట్టు చింతపల్లి ఎంపీడీవో సీతామహాలక్ష్మి తెలిపారు.మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగే ఈ సమావేశానికి జెడ్పీటీసీ,ఎంపీపీతో పాటు అన్ని పంచాయతీల సర్పంచ్‌లు,ఎంటీసీలు హాజరు కావాలన్నారు. అన్ని శాఖలు మండల స్థాయి అధికారులు పూర్తి సమాచారంతో విధిగా సమావేశానికి హాజరు కావాలన్నారు.

### బీఎల్‌వోలకు శిక్షణ



బూత్ స్థాయి అధికారులతో తహసీల్దార్ రాజ్‌కుమార్, నోడల్ అధికారి చెల్లయ్య

**జి.మాడుగుల:** మండలంలోని బీఎల్‌వోలకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరు ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని బూత్ స్థాయి అధికారులందరికీ నోడల్ అధికారి చెల్లయ్య ఒక్కరోజు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజ్‌కుమార్, మాస్టర్ ట్రైనీలు, ఆర్ఐ తదితరులు పాల్గొన్నారు.



చింతపల్లిలో నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ బాలయ్యపడాల్, పార్టీ మండల అధ్యక్షుడు గణబాబు, సర్పంచ్ పుష్పలత



రేఖపల్లిలో రాజశేఖర రెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ముంచంగిపుట్టులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సర్పంచులు,ఎంపీటీసీలు



చింతూరులో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న ప్రజా ప్రతినిధులు, నాయకులు



నల్లగొండలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు,కార్యకర్తలు

# జన హృదయనేతకు ఘన నివాళి

- ఘనంగా మహానేత జయంతి
- వాడవాడలా నివాళులు

మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు జిల్లాలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతోపాటు అభిమానులు పెద్ద సంఖ్యలో వైఎస్సార్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఆస్పత్రుల్లో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేదల ఆశాజ్యోతి వైఎస్ రాజశేఖర రెడ్డి అని తెలిపారు. సంక్షేమ పథకాలతో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు.



హుకుంపేటలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కూనవరంలో కేక్ కట్ చేస్తున్న జెడ్పీటీసీ, ఎంపీపీలు



మారేడుమిల్లిలో నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



పొల్లూరులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



గంగవరంలోనివాళులర్పిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచ్‌లు పార్టీ నాయకులు



రంపచోడవరంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



ఇందుకూరుపేటలో కేక్ కట్‌చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

**చింతపల్లి:** మహానేత, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం చింతపల్లి పాతబస్‌స్టాండ్‌లో ఉన్న రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళలర్పించారు.ఈ సందర్భంగా జెడ్పీటీసీ పోతురాజు బాలయ్యపడాల్, పార్టీ మండల అధ్యక్షుడు పాంగి గణబాబు,సర్పంచ్ దురియా పుష్పలతతో పాటు మండల నాయకులు కేక్ కట్‌చేశారు.అనంతరం ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి జల్లి సుదాకర్,చౌడుపల్లి సర్పంచ్ లక్ష్మి,ఎంపీటీసీలు జయలక్ష్మి,నాగలక్ష్మి,మోహన్‌రావు,ఆస్పత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్లు జల్లి హలియా రాణి,కవడం ఈశ్వరరావు,కో ఆప్షన్ సభ్యుడు నాజర్‌వల్లి,మాజీ వైస్ ఎంపీపీ బూసరి కృష్ణారావు,మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు చిందాడ అప్పారావు,నాయకులు అంగదరావు,కరుణానిధి,పరమేశ్వరావు పాల్గొన్నారు.

**ముంచంగిపుట్టు:** మహానేత, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బడుగుల ఆశాజ్యోతి అని ఎంపీపీ అరిసెల సీతమ్మ అన్నారు.మండల కేంద్రంలో వైఎస్సార్ జయంతిని మంగళవారం పార్టీ మండల అధ్యక్షుడు పద్మారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ సీతమ్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ భాగ్యవతి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అరబీరు జగబందు, సర్పంచ్‌లు నరసింగరావు,బాబురావు,గంగాధర్,ఎంపీటీసీలు సుబ్బలక్ష్మి,కమల,గణపతి పాల్గొన్నారు.

**గంగవరం :** డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతిని స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల కమిటీ అధ్యక్షుడు యెజ్జు వెంకటేశ్వరరావు, పార్టీ మండల ఇన్‌చార్జి సీహెచ్ రఘునాథ్ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు రొట్టెలు ,పండ్లు, పాలు పంపిణీ చేశారు. ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బేబీ రత్నం, వైస్ ఎంపీపీ గంగాదేవి, ఎంపీటీసీ సభ్యులు వెంకటలక్ష్మి, సర్పంచ్‌లు మరిడమ్మ , కె.లక్ష్మి, లీలావతి, సొసైటీ మాజీ డైరెక్టర్ పండా సిద్ధార్థ దొర, నెల్లిపూడిసొసైటీ మాజీఅధ్యక్షుడు ఎస్.ఏసు పాల్గొన్నారు.

**వీఆర్‌పురం:** డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని వైఎస్సార్ సీపీ ఆర్టీఐ జిల్లా విభాగం అధ్యక్షుడు బొడ్డు సత్యనారాయణ ఆధ్వర్యంలో రేఖపల్లి సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. రేఖపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పళ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మాచర్ల గంగులు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలు, ఎంపీటీసీ బంధం విజయలక్ష్మి, సర్పంచులు వడ్డానపు శారదా, సోడె నర్సమ్మ, పిట్టా రామారావు, మండల కమిటీ సభ్యులు ముత్యాల గౌతమ్, వడ్డానపు చిన రాజారావు పీసా కమిటీ ఉపాధ్యక్షుడు కోటం జయరాజు, ఉప సర్పంచ్ ముంజపు రాము తదితరులు పాల్గొన్నారు.

**కూనవరం:** కూనవరంలో వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్‌చేసి అందరికీ పంచారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆలూరి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ గుజ్జా విజయ, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆవుల మరియాదాస్, ఎస్టీసెల్ రాష్ట్ర నాయకులు గుజ్జా బాబు, రైతు సంఘం అధ్యక్షుడు నోముల కొండల రావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ దివాకర్, మాజీ డైరెక్టర్ డి.గంగాధరరావు, ఇంటి పూర్ణానందం, మహిళా నాయకురాలు కొమ్మాని సునీత, ఎం పూర్ణ, భరతమూర్తి, కె.మోహన్‌రావు, యూత్ ప్రెసిడెంట్ సోందె పాపారావు, బి.వెంకటేష్, కె. రాజకుమార్, సత్తిపండు, ఎస్.సత్యనారాయణ పాల్గొన్నారు.

**చింతూరు:** స్థానిక మెయిన్‌రోడ్‌లోని వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ చింతూరు మండల కమిటీ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించి, నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్ చేశా. ఎంపీపీ సవలం అమల, వైస్ ఎంపీపీ మేడేపల్లి సుధాకర్, ఎంపీటీసీ సున్నం నాగరాజు, సర్పంచ్‌లు కారం కన్నారావు, అగరం సుబ్బలక్ష్మి, కాక అరుణ కుమారి, కుంజా తిరపతిరావు, కో ఆప్షన్ మెంబర్ ఎండీ జిక్రియా, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ యగుమంటి రామలింగారెడ్డి పాల్గొన్నారు.

**హుకుంపేట:** మండల కేంద్రం హుకుంపేటలో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పాంగి అనిల్ ఆధ్వర్యంలో వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. నాలుగు రోడ్ల కూడలి వద్ద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళిలర్పించి,కేక్ కట్ చేశారు. పార్టీ జిల్లా ఉపాధ్యాక్షుడు బత్తిరి రవిప్రసాద్,స్థానిక సర్పంచ్ సమిడ వెంకటపూర్ణిమ,మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు కొర్ర కాసులమ్మ పాల్గొన్నారు.

#### గొడుగుల పంపిణీ

వైఎస్సార్-టీఎస్ఆర్ చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్,వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా జిల్లా మాజీ కన్వీనర్ తెడబారికి సురేష్‌కుమార్ మంగళవారం మండలంలోని గిరిజనులకు గొడుగులు పంపిణీ చేశారు. తడిగిరి,బిజ్జపల్లి,ఒడిశా ప్రాంతంలో వ్యవసాయం చేస్తున్న గిరిజనుల వద్దకు వెళ్లి గొడుగులు అందజేశారు.

**వై.రామవరం:** డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా మండలంలోని చవిటిదిబ్బలులో నిర్వహించిన కార్యక్రమంలో ఘనంగా నివాళులర్పించారు. ఎంపీపీ కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ కర్ర వెంకటలక్ష్మి, ఎంపీటీసీ వీరమళ్ల సుబ్బలక్ష్మి, నాయకులు కరణం కనకరాజు, బలిరెడ్డి సూకరాజు, వి తిరుపతిరెడ్డి, కె లక్ష్మణరావు, ఎం. నారాయణరావు, బలిరెడ్డి తాతబ్బాయి, కలిమెల బాబురావు పాల్గొన్నారు.

**కొయ్యూరు:** దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి పాలన స్వర్ణయుగం లాంటిదని ఎంపీపీ బడుగు రమేష్ బాబు,జెడ్పీటీసీ వారా సూకరాజు,మండల పార్టీ అధ్యక్షుడు బిడిజన అప్పారావు, వైస్ ఎంపీపీలు అంబటి సూకాలు, అప్పన వెంకటరమణ అన్నారు.రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా నల్లగొండలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రేగటి మునిలినాయుడు,శరభన్నపాలెం సర్పంచ్ కిముడు సత్యనారాయణ, చింతపల్లి ఏఎంసీ మాజీ చైర్మన్ జె.రాజులమ్మ, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాడి సత్యనారాయణ, బీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ గాడి నాగమణి, సోషల్ మీడియా కోకన్వీనర్ బండి సుధాకర్,సర్పంచ్‌లు కోడా రాంబాబు,సోమన్నదొర,రీమెల శ్రీను తదితరులు పాల్గొన్నారు. బూదరాళ్లలో మాజీ సర్పంచ్ సూరిబాబు,గుడ్లపల్లిలో పలువురు నేతలు నివాళులర్పించారు.

**పెదబయలు:** వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను పెదబయలులో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మజ్జి చంద్రుబాబు,జెడ్పీటీసీ కూడ బొంజుబాబు తదితరులు ఘనంగా నివాళులర్పించారు. మండలంలోని పెదకోడాపల్లి, లక్ష్మీపేట,రాయిమామిడి గ్రామాల్లో జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మజ్జి చంద్రుబాబు,జెడ్పీటీసీ కూడ బొంజుబాబు, వైస్ ఎంపీపీ రాజుబాబు, మండల పార్టీ ఉపాధ్యక్షులు పల్టాసింగి ధనరాజ్,మాజీ ఎంపీపీలు జర్సింగి సూర్యనారాయణ,సల్లంగి ఉమామహేశ్వరరావు,మాజీ జెడ్పీటీసీలు జర్సింగి గంగాభవాని,కొంటా సూర్యనారాయణ,మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కాతారి సురేష్ కుమార్, అరకు నియోజకవర్గం గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు సందడి కొండబాబు, జర్సింగి రాంనాయుడు, మాజీ సర్పంచ్‌పాంగి సింహాచలం, సర్పంచ్‌లు కృష్ణారావు,తెరవాడ వెంకటరావు,మాజీ సర్పంచులు వంతాల కామేశ్వరరావు,అనిత,కృష్ణారావు,నాయకులు కనకరాజు,. నాగంనాయుడు,దనలక్ష్మి, నవీన,అన్నపూర్ణ, వంతాల అప్పారావు పాల్గొన్నారు.

**రంపచోడవరం:** పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ఆశాజ్యోతి దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర రెడ్డి అని, గిరిజనుల హృదయాల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారని ఎంపీపీ బందం శ్రీదేవి అన్నారు. రంపచోడవరంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు జల్లేపల్లి రామన్నదొర ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహానేత మన్యంలో గిరిజనులకు ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. అనంతరం స్థానిక ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంగా బొజ్జయ్య,వడగల ప్రసాద్, రమేష్ దొర, ఎస్టీ సెల్ కన్వీనర్ పండా రామకృష్ణదొర, ఎంపీటీసీ ఉలవల లక్ష్మి, కుంజం వంశీ పాల్గొన్నారు. కొండమొదలు కాలనీ, మురుసుమిల్లి పంచాయతీ బోర్నగూడెం, దేవీపట్నం మండలం ఇందుకూరుపేటలలో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఇందుకూరుపేటలో ఎంపీపీ కుంజం మురళీ,సర్పంచ్ కారం కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు. మారేడుమిల్లిలో మాజీ ఎంపీటీసీ గొర్లె అనిల్ ప్రసాద్‌అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ గొర్లె బాలాజీ బాబు, సర్పంచ్ కొండ జాకోబ్, పార్టీ మండల అధ్యక్షుడు సత్తి సత్యనారాయణరెడ్డి, వైస్‌ఎంపీపీ లక్కొండ రవి కుమార్,పార్టీ నాయకులు బొడ్డేటి రవికుమార్, ఉప సర్పంచ్ బొడ్డేటి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

**మోతుగూడెం:** మోతుగూడెం, పొల్లూరు, డొంకరాయి గ్రామాల్లో వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మోతుగూడెం సర్పంచ్ ఆకెటి సీత, ఉప సర్పంచ్ మీనా సుజాత, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి జెర్రి ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పొల్లూరు పాఠశాలలో పిల్లలకు పుస్తకాలు, పలకలు పంపిణీ చేశారు.

**గూడెంకొత్తవీధి:** మండల కేంద్రం జీకే వీధిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గూడెం ఆస్పత్రిలో రోగులకు పాలు,రొట్టెలు పంపిణీ చేశారు. ఎంపీపీ బోయిన కుమారి, పార్టీ మండల అధ్యక్షుడు కంకిపాటి గిరిప్రసాద్,మాజీ అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్,వైస్ ఎంపీపీ దేముడు,సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కె. రామకృష్ణ,సుభద్ర, ఎంపీటీసీలు కృష్ణమూర్తి,రాజులమ్మ,ఈశ్వరి,కో ఆప్షన్‌సభ్యులు దావీద్, మైనారిటీ విభాగం సభ్యులు మజీద్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

**అడ్డతీగల:** వైఎస్‌రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను అడ్డతీగలలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు,జెడ్పీటీసీ సభ్యుడు మద్దాల వీర్రాజు,ఎంపీపీ బొడ్డపాటి రాఘవ,వైఎస్సార్‌సీపీ అడ్డతీగల మండల యువజన విభాగం అధ్యక్షుడు సామిదాల రాజారమేష్, అడ్డతీగల సర్పంచ్ పప్పుల చిట్టమ్మ, ఏపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దంగేటి సత్తిబాబు తదితరులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కేక్ కట్‌చేశారు.

**దుంబ్రిగుడ:** డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను మండల కేంద్రం దుంబ్రిగుడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పీహెచ్‌సీలో మండల కార్యదర్శి మఠం శంకర్ ఆధ్వర్యంలో రోగులకు రొట్టెలు, పాలు, పండ్లు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు స్వామి తదితరులు పాల్గొన్నారు.

**జి.మాడుగుల:** మండల కేంద్రం జి.మాడుగులలో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు సురభంగి రామకృష్ణ, వైస్ ఎంపీపీ మత్స్యరాస వెంకటగంగరాజు ,ఎంపీటీసీ మత్స్యరాస విజయకుమారి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సుర్మని మత్స్యకొండం నాయుడు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు వంజరి సీతారాం నాయుడు, పండుదొర, వైఎస్సార్‌సీపీ యూత్ జిల్లా అధ్యక్షుడు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

#### వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

**కూనవరం:** బీసీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ యాదవ్ పిలుపు మేరకు కాచవరంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు ఆవుల మరియాదాస్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బీసీల సంక్షేమానికి పెద్ద పీట వేశారన్నారు. ఈకార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు చిమడబోయిన మధు, చామంతుల వెంకన్న,దీకొండ గంగాధర్‌రావు, కట్టిబోయిన వెంకటేశ్వరరావు, కె.వీర్రాజు, భరతమూర్తి, కెసునీత, శేఖర్, వంశీ, బాబ్జీ, రాజు, కిరన్, రాజు పాల్గొన్నారు.

### వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం



తోటపల్లిలో వైఎస్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న నేతలు

**ఎటపాక:** డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను ఎటపాక మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తోటపల్లి వెఎస్సార్‌సీపీ మండల కమిటీ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి క్షీరాభిషేకం చేసి, కేక్ కట్ చేశారు. జెడ్పీటీసీ ఉబ్బా సుస్మిత, ఎంపీపీ కాక కామేశ్వరి,మండల ముఖ్యనేత ఆకుల వెంకటరామారావు, ఎంపీటీసీ గొంగడి వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం తోటపల్లిలో కేన్సర్ వ్యాధితో బాధపడుతున్న చన్నీళ్ల ప్రసాద్‌కు నేతల సహకారంతో 25 కిలోల బియ్యం,నిత్యావసర సరకులు, రూ 2వేల నగదు అందజేశారు. నందిగామ,రాజుపేటలలోపార్టీ శ్రేణులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నేతలు రేవతి,నర్సింహారావు,సర్పంచ్ ఇంగిలపు బేబి తదితరులు పాల్గొన్నారు.



అడ్డతీగలలో నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు,ప్రజాప్రతినిధులు



దుంబ్రిగుడ పీహెచ్‌సీలో రొట్టెలు, పాలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ మండల కార్యదర్శి శంకర్



జీకే వీధిలో రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు



జి.మాడుగులలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పిస్తున్న నాయకులు



కాచవరంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఆవుల మరియాదాస్



తడిగిరిలో గొడుగులు పంపిణీ చేస్తున్న తెడబారికి సురేష్‌కుమార్



పెదబయలులో నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు, జెడ్పీటీసీ తదితరులు





చవిటిదిబ్బలులో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

# మత్తుపదార్థాల జోలికి పోవద్దు



పనసలపాలెం ఆశ్రమ పాఠశాలలో అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రామకృష్ణ



గంగవరం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ వెంకటేష్



అడ్డతీగల జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ నరసింహమూర్తి



జడ్డంగిలో ఓ దుకాణంలో తనిఖీ చేస్తున్న సీఐ, ఎస్ఐ

**వై.రామవరం:** మత్తు పదార్థాలకు అలవాటుపడి అనారోగ్యం పాలుకావద్దని, వాటికి దూరంగా ఉండాలని స్థానిక ఎస్ఐ బి. రామకృష్ణ విద్యార్థులకు సూచించారు. పనసలపాలెం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలకు సమీపంలో ఏవిధమైన దుకాణాలు పెట్టనివ్వవద్దని హెచ్‌ఎం, సిబ్బందికి సూచించారు. అనంతరం పనసలపాలెంలోని దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐ జి.నాని నాని నరేందర్ , హెచ్‌ఎం అప్పలనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

**అడ్డతీగల :** డ్రగ్స్,సైబర్ నేరాల పట్ల యువత అవగాహన పెంచుకోవాలని అడ్డతీగల సీఐ బి.నరసింహ మూర్తి అన్నారు.స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మంగళవారం డ్రగ్స్,సైబర్ నేరాలు,రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. విద్యాలయాలు గంజాయి రహిత ప్రాంతాలుగా ఉంచడానికి ఈగల్ టీంలను ఏర్పాటు చేసినట్టు చెప్పారు.

**గంగవరం:** మత్తుపదార్థాల జోలికి ఎవరూ వెళ్ల వద్దని గంగవరం ఎస్ఐ బి.వెంకటేష్ అన్నారు.ఆపరేషన్ సేవ్ క్యాంపస్ జోన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్కూల్‌కు 100 మీటర్ల దూరం వరకుగల కిరాణా దుకాణాలను తనిఖీ చేశారు.

#### దుకాణాల్లో విస్తృతంగా తనిఖీలు

**రాజవొమ్మంగి:** జడ్డంగిలోని పలు దుకాణాల్లో సీఐ సన్యాసినాయుడు, ఎస్ఐ చినబాబు మంగళవారం విస్తృతంగా తనిఖీలు చేశారు. పొగాకు, ఖైనీ, గుట్కా తదితర మత్తు పదార్థాల విక్రయాలపై ఆరా తీశారు. అనంతరం జడ్డంగిలోని పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.

### పంచాయతీల అభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

**గూడెంకొత్తవీధి:** పంచాయతీలను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు సిబ్బంది కృషి చేయాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. డీఏలు,కార్యదర్శులు,మండలస్థాయి అధికారులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పంచాయతీల్లో పేదరికాన్ని తగ్గించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఇందుకు అవసమైన ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంల డిప్యూటీ ఎంపీడీవో మహేష్,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.